
సాక్షి గుంటూరు

ఆదివారం, 19, జూలై, 2026



పులిచింతల సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో వస్తుత నిల్వ 29.480 టీఎంసీలు. సాగునీటి అవసరాల నిమిత్తం ప్రాజెక్టు నుంచి దిగువకు 400 క్యూసెక్కుల వదలుతున్నారు.



వారాహి నవరాత్ర మహోత్సవాలు

చందోలు(క్రర్తపాలెం): బగళాముఖి ఆలయంలో వారాహి నవరాత్ర మహోత్సవాలలో నాలుగవ రోజు అమ్మవారిని మహాసిద్ధిగా శ్రీమద్వారాహి అలంకరణలో కొలువుతీర్చారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 513.50 అడుగులకు చేరింది. జలాశయం నుంచి ఎన్ఎస్పీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ



నరసరావుపేట రూరల్: లింగంగుంట్ల శంకర భారతీపురం జెడ్పీ హైస్కూల్‌లో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా విద్యార్థినులకు 101 సైకిళ్లను పంపిణీ చేశారు. పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో బ్యాంక్ జోనల్ హెడ్ ఎం.పిచ్చయ్య, రీజినల్ హెడ్ జీవీ రమణారావు, నరసరావుపేట శాఖ మేనేజర్ పి.వెంకట రవికుమార్‌లు అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థినులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సైకిళ్ల పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. హెచ్‌ఎం పార్వతి, ఉపాధ్యాయులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం భవనంకు డాక్టర్ గజ్జల నివాళులు



నరసరావుపేట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి భవనం వెంకటరామిరెడ్డి జయంతిని పురస్కరించుకొని శనివారం వెంకటరామి మెమోరియల్ జీబీఆర్ హాస్పిటల్‌లో సత్రినపల్లి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవరెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి భవనం చేసిన సేవలను కొనియాడారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

కనక దుర్గమ్మకు సారె సమర్పణ



మంగళగిరి టౌన్: విజయవాడ కనకదుర్గ అమ్మవారికి మంగళగిరి పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం సారె సమర్పించారు. ఈ మేరకు మంగళగిరి మెయిన్ బజారులోని ఆర్యవైశ్య కల్యాణ మండపం నుంచి విజయవాడ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం వరకు పెద్ద ఎత్తున మహిళలు తరలివెళ్లారు. తొలుత మెయిన్ బజారులోని ఆర్యవైశ్య కల్యాణ మండపం నుంచి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వరకు మహిళా సంఘం ప్రతినిధులు చీర, పూలు, పండ్లు, స్వీట్లతో ఊరేగింపుగా వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. దుర్గ గుడంచి వద్ద కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీపురమల్లు అపర్ణ పార్వతి, కోశాధికారి వెంకట కీర్తి, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మంగళగిరి పట్టణ ఆర్యవైశ్య సంఘాల సమైక్య అధ్యక్షుడు నంకా బాలాజీ గుప్త హాజరయ్యారు.

ఆపరేషన్ క్లీన్‌స్వీప్‌లో మంగళగిరికి ప్రథమ స్థానం



మంగళగిరి టౌన్: ఆపరేషన్ క్లీన్ స్వీప్ పారిశుద్ధ్య కార్యక్రమంలో మూడు లక్షల జనాభాకు పైబడిన పట్టణ స్థానిక సంస్థల విభాగంలో మంగళగిరి - తాడేపల్లి నగర పాలక సంస్థ రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించింది. ఈ మేరకు గుడివాడలో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఎంటీఎంసీ కమిషనర్ ఆలంబాషా అవార్డును, ప్రశంస పత్రాన్ని శనివారం అందుకున్నారు. సృష్టత, పారిశుద్ధ్య నిర్వహణలో ఎంటీఎంసీ కనబర్చిన విశిష్ట పని తీరుకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించినట్లు అధికారులు తెలిపారు. నగర పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ విజయం సాధించినట్లు పేర్కొన్నారు.

మహిళల భద్రతపైనా అదే హైడ్రామా

- వివాహితను వివస్త్రను చేసిన కేసులో రాజకి టీడీపీ ప్రయత్నాలు
- బండారం బట్టబయలు కావడంతో తప్పనిసరై చర్యలు
- సంఘటన జరిగిన మూడు రోజుల తర్వాత హడావుడి
- నామమాత్రంగా చర్యలు తీసుకుని చేతులు దులుపుకోన్న పాలకులు
- చిన్న కేసుల్లో రోజుకు నలిపించే పోలీసులు ఇక్కడ నిందితులను దాచే యత్నం
- ప్రెస్‌మీట్‌లో సైతం నిందితులను ప్రవేశపెట్టిన పోలీస్ అధికారులు
- వీడియో బయటికొచ్చాక ఎమ్మెల్యే నుంచి సీఎం వరకు చర్యలంటూ ప్రకటనలు
- టీడీపీ నేతను సస్పెండ్ చేసి ... సీఐను టీఆర్‌కు పంపడంతోనే సరి



సాక్షి ప్రతినిధి, గుంటూరు: మహిళ జోలికి వస్తే అదే చివర రోజుతుందని చెప్పే చేత కుద్రబాబు, మహిళ జోలికి రావాలంటేనే వెన్నులో వణుకు పుట్టలాని పెద్ద పెద్ద మాటలు చెప్పే డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మహిళ జోలికి వస్తే ఎంతటివారినైనా ఊరుకోనిని చెప్పే హోంమంత్రి అనిత, మహిళా ఎమ్మెల్యేగా ఉన్న గజ్జల మాధవి... గుంటూరు నగరంలో సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా టీడీపీ నేత మల్లెల వెంకటరమణమూర్తి, స్నేహ కూలయి విషయంలో తనకు రూ.10 వేల భప్పం కట్టలేదనే ఆక్రుసతో సదిరోద్యుప్తు ఓ మహిళను వివస్త్రను చేసి బీభత్సం కొడుతూ హింసించినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదనే తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వీడియో వెలుగులోకి రావడంతోనే...

తొలుత విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేసి నప్పటికీ, మహిళను వివస్త్రను చేసి కొడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో రావడం, 'సాక్షి' బయటపెట్టడంతో రాజకీయ ద్రూపాకు తెర తీశారు. ఓపక్క 15న ఘటన జరిగితే, 16వ తేదీన బాధితులు తనను కలిశారని చెబుతున్న వెన్నే ఎమ్మెల్యే గజ్జల మాధవి.. ఇంత ఆమానుష ఘటనకు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోలేదు. 17వ తేదీ రాత్రి వరకు ఎందుకు తాస్సారం చేశారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాజ్ ప్రయత్నాలు చేసిన టీడీపీ నేతలు అవి ఫలించకపోవడం, వీడియోలు బయటకు రావడంతో ఇక చేసేదిలేక పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామని కేసును రీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారనే విమర్శలు విని‌పిస్తున్నాయి. 15వ తేదీన సంఘటన జరిగితే, 18వ తేదీ వరకు హోంమంత్రి గానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు గానీ ఈ విషయంపై స్పందించకపోవడం చూస్తుంటే పీరికి మహిళ భద్రత పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోంది. ఇదేదో మారుమూల ప్రాంతంలో జరిగిన సంఘ టన కాదు. జిల్లా కేంద్రమైన గుంటూరు నడి బొడ్డున ఇంత దారుణం జరుగుతుంటే ఇంటిలి జెన్స్ ఏం చేస్తోంది? కనీసం హోంమంత్రికి సమా చారం లేదా? ఉన్నా టీడీపీ నేతలు దేనిన దారం చేసి తీవ్రంగా కొడుతూ హింసించినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదనే తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఏడీయో వెలుగులోకి రావడంతోనే...

తొలుత విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేసి నప్పటికీ, మహిళను వివస్త్రను చేసి కొడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో రావడం, 'సాక్షి' బయటపెట్టడంతో రాజకీయ ద్రూపాకు తెర తీశారు. ఓపక్క 15న ఘటన జరిగితే, 16వ తేదీన బాధితులు తనను కలిశారని చెబుతున్న వెన్నే ఎమ్మెల్యే గజ్జల మాధవి.. ఇంత ఆమానుష ఘటనకు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోలేదు. 17వ తేదీ రాత్రి వరకు ఎందుకు తాస్సారం చేశారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఇంత ఆలస్యమా?

సంఘటన జరిగి మూడు రోజులు దాటిన తర్వాత మహిళల పట్ల ఆపార ప్రేమ ఉన్నట్లు, వారి భద్రత విషయంలో తాము చిత్తశుద్ధితో ఉన్నట్లు నటించడంలో అధికార పార్టీ నేతలు ఒకరికొకరు పోటీ పడుతు న్నారు. ఎమ్మెల్యే గజ్జ మాధవి నుంచి సీఎం చంద్రబాబు వరకు మూడు రోజులపాటు నిద్ర నటించి, వీడియోలు బయటకు రాగానే ఉలిక్కిపడి నామమాత్రంగా చర్యలు తీసుకు న్నారు. తామేదో ఈ సంఘటనపై సీరి యస్‌గా ఉన్నట్లు రాజకీయ వ్రూపాలు ఆడుతున్నారు. ఇందులో భాగంగా ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత కూడా ఆరెస్టు చేయని పోలీసులు... వీడియోలు బయటకు రాగానే ఏకంగా ఏకంగా జిల్లా ఎస్పీ శని వారం రాత్రి మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌కో కలసి బాధితురాలి ఇంటికి వచ్చి మరీ విచారణ చేయడం గమనార్హం. వీడియోలు బయటకు వస్తేనో వరకు కనీసం దారుణ ఘటనకు కారకుడైన టీడీపీ నేత, ఆయన బంధువులను ఆరెస్టు చేయకపోవడం చూస్తుంటే ఈ ఆమానవీయ ఘటనపై ఏ స్థాయిలో స్పందించారో అర్థమవుతోంది. చివరకు సీఐను బీఆర్‌కు పంపి చేతులు దులుపుకొన్నారనే విమర్శలు వస్తున్నాయి.

ఇంపై స్పందించేందుకు మనసు రాలేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఏం చేసినా మనవారైతే ఓకే..

చిన్న చిన్న సంఘటనలకే నిందితులను రోడ్లపై ఊరేగించి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి హింసించడం వంటివి చేసే పోలీసు యంత్రాంగం.. రేంజ్ ఐజీ, జిల్లా ఎస్పీ కార్యాలయాలకు మూడేవేల దూరం లో ఉన్న కృష్ణబాబు కాలనీలో ఓ మహిళను వివ స్త్రను చేసి దారుణంగా కొట్టిన ఘటనకు పాల్పడిన నిందితుల విషయంలో మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళను అంత దారుణం గా హింసించిన నిందితులను కనీసం ప్రెస్‌మీట్‌లలో కూడా చూపించకుండా, దొంగతా టుగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం చూస్తుంటే చక్రపాత వెలకి తీయలేదని. ఎంతటి నేరం చేసినా వారు అధికార పార్టీకి చెందిన వారైతే చాలు పోలీసులు సైతం ప్రత్యక్ష ప్రేమ చూపుతున్నారనేది స్పష్టమవుతోంది.

మూడు రోజులు తరువాత బాధిత మహిళ ఇంటికి ఎస్పీ

బాపట్లపార్టీ: కృష్ణబాబుకాలనీలో వివస్త్రను గురైన బాధిత మహిళ ఇంటికి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మూడు రోజుల తరువాత ఆల స్యంగా వచ్చి పరామర్శించారు. శనివారం రాత్రి జిల్లా ఎస్పీ కృష్ణబాబుకాలనీకి చేరుకుని మహితతో, కుటుంబసభ్యులతో మాట్లాడారు. న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామ న్నారు. సంఘటనకు సంబంధించి సీసీటీవీ ఫుటేజీను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేస్తామన్నారు. బాధి తురాలి గోప్యత, గౌరవాన్ని కాపాడేందుకు సం బంధిత అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు వీడియోను మెటనే తొలగించాలని అభ్యర్థ నలు పంపించామని చెప్పారు. ఇదిలా ఉండగా, ఘటన జరిగి మూడు రోజులవుతుండగా, బాధి తురాలి ఇంటికి ఎస్పీ ఇప్పుడు రావడంపై మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి....

జిల్లా కోర్టులో లోక్ అదాలత్

గుంటూరు టీగర్: జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ బి. సాయి కళ్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్ట్ ప్రాంగణంలో స్పెషల్ లోక్ అదాలత్ జరిగింది. జిల్లా వ్యాప్తంగా 26 బెంచ్‌లను, గుంటూరు జిల్లా కోర్ట్ ప్రాంగణంలో 3 బెంచ్‌లను ఏర్పాటు చేశారు. మొత్తం 143 చెక్ బౌన్స్ కేసు లను పరిష్కరించారు. వాటి విలువ రూ. 2.50 కోట్లు అని తెలిపారు.

ఈవీ వాహనాలు మేలు

గుంటూరు చెక్: వర్యావరణానికి ఈ-ఆటోలు కీలకమని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ తెలిపారు. ఆపరేషన్ క్లీన్, గ్రీన్ సిటీలో భాగంగా శనివారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ, జేసింసీ కమిషనర్ కె.మయూర్ అశోక్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గజ్జా మాధవి, బార్డ్ చైర్మన్ రాంబాబు యాదవ్ తదితరులతో కలిసి ఈ-ఆటోలు, ఈ-బైక్‌లు, ఈ-కార్లు, ఈ-బస్సులను ప్రారంభించారు. రెత్త సేకరణకు 200 ఆటోలకే ఈవీలతోపాటు స్వీపింగ్ మిషన్లు వచ్చాయన్నారు.

రూ.10 కోట్లతో ఆర్థో అండ్ ట్రామా కేర్ సెంటర్

- డెక్కన్ టుబాకో ఎక్స్‌పోర్ట్ ప్రైవేటు లిమిటెడ్ ఎండీ షఫీక్ భాన్ విరాళం
- జీజీహెచ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం
- కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి



ఆర్థో అండ్ ట్రామా కేర్ సెంటర్ శిలాఫలకం

గుంటూరు మెడికల్: డెక్కన్ టుబాకో ఎక్స్‌పోర్ట్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ షఫీక్ భాన్ రూ. 10 కోట్లు విరాళంతో తన తండ్రి పేరు మీద నిర్మిస్తున్న అజీజ్‌భాన్ ఆర్థో అండ్ ట్రామా బ్లాక్‌కు శనివారం గుంటూరు జీజీహెచ్‌లో శంకు స్థాపన, భూమిపూజ కార్యక్రమం నిర్వహిం చారు. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా శంకుస్థాపన చేశారు.

- ఈ సందర్భంగా కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పారిశ్రా మిక వేత్త తులసి రామచంద్ర ప్రభు రూ.10 కోట్ల విరాళంతో నర్సింగ బ్లాక్‌ను సిద్ధం చేస్తున్నామని, నాట్కో ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మిస్తున్న క్యాన్సర్ ఆడిషనల్ బ్లాక్ త్వరలో అందుబాటులోకి వస్తుం దన్నారు.
- డెక్కన్ టుబాకో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ షఫీక్ భాన్ తన తండ్రి పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు. నూతనం గా నిర్మిస్తున్న ఆర్థో అండ్ ట్రామా సెంటర్‌లో మం డ వరకలు అందుబాటులో ఉంటాయని, ఐదు అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నామ న్నారు. అత్యాధునిక వైద్య సౌకర్యంతో 18 నెలల్లో భవన నిర్మాణం పూర్తి చేసిలా సన్నా హాలు చేస్తున్నామన్నారు.
- ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ షఫీక్ భాన్ జీజీహెచ్‌కు పచ్చే పేద రోగులకు కార్పొరేట్ వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు భవన నిర్మాణం చేయడం ఎం తో అభినందనీయమన్నారు.
- ఎమ్మెల్యే బార్డ్ రామాంజనేయులు మాట్లా డుతూ అదునాతన వైద్య సౌకర్యాలు అందుబా టులోకి తీసుకొర్చేందుకు విరాళం అందజేసిన

విస్తృత స్థాయిలో హరితవనం అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డాక్టర్ పి.కృష్ణయ్య

గుంటూరు మెడికల్: స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా మూడవ శని వారం అమాహన కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డాక్టర్ పి.కృష్ణయ్య పల్లాదు జిల్లా రాచేపల్లి మండలం లో ఉన్న ఆంధ్ర సిమెంట్ లిమిటెడ్ పరిశ్రమను సంద ర్శించారు. ఈ సందర్భంగా పరిశ్రమలో అమలవు తున్న కాలుష్య నియంత్రణ చర్యలు, పర్యావరణ నిర్వహణ విధానాలు, గ్రీన్‌బెల్ట్ అభివృద్ధి కార్యక్రమా లను సమీక్షించారు.

- ఈ సందర్భంగా డాక్టర్ పి.కృష్ణయ్య మాట్లాడుతూ పరిశ్రమ ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో హరితవనాన్ని విస్తృత స్థాయిలో గ్రీన్‌బెల్ట్‌ను అభి వృద్ధి చేయాలని పరిశ్రమ యాజమాన్యానికి సూచించారు.
- స్థానిక జాతుల వృక్షాలు పర్యావరణ సమతు ల్యతను కాపాడటంలో, గాలి నాణ్యతను మెరుగు పరచడంలో, జీవ వైవిధ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.
- పరిశ్రమలు కాలుష్య నియంత్రణ పరికరాలను సమర్థంగా నిర్వహిస్తూ, పర్యావరణ అనుమతు లలో నిర్దేశించిన అన్ని షరతులను ఖచ్చితంగా పాటించాలని, పర్యావరణ పరిరక్షణను తమ సామాజిక బాధ్యతలో భాగంగా భావించి పరిస్థి హరిత కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.



ప్రతిజ్ఞ చేస్తున్న డాక్టర్ పి.కృష్ణయ్య, ఎం.డీ.నజీనా బేగం, అధికారులు

- ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఇంటి వద్దే తడి, పొడి, గృహ ప్రమాదకర, పారిశుద్ధ్య వ్యర్థాలను వేర్వే రుగా వర్గీకరించి నిర్వహించడం ద్వారా పరిశుభ్ర మైన పరిసరాలను సులభతరం చేయవచ్చని వివరించారు.
- ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, రెత్తను ఒక్కచోట సైతం అక్కడ వేయకుండా సరైన విధంగా నిర్వహిం చడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.
- ఆవగాహన కార్యక్రమంలో ఆంధ్ర సిమెంట్ కాల నీలోని మహిళలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ర్రైమరీ విద్యార్థులతో మమేకమై పర్యావరణ పరిరక్షణ, వాయు, నీటి కాలుష్య నివారణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాల అమలు, మొక్కల పెంపకం ప్రాముఖ్యతపై వివరించారు. పర్యావరణ బాధ్యతపై వైజ్ఞానిక కర్స్పించారు.
- అనంతరం ర్రైమరీ సిమెంట్ ప్లాంట్‌లో పాటు అను బంధ సున్నపురాయి గనులను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు.
- గుంటూరు ప్రాంతీయ అధికారి ఎం.డి.నజీనా బేగం మాట్లాడుతూ, పరిశ్రమలు పర్యావరణ ప్రమాణాలను నిరంతరం పాటించడంతో పాటు గ్రీన్‌బెల్ట్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాల న్నారు. సృష్ట ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెం పొందించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్విరామెంటల్ ఇంజ నీర్ వి.ప్రజ్ఞ, ఆంధ్ర సిమెంట్స్ ప్లాంట్ హెడ్ సుబ్బారావు, పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులు, ర్రైమరీ స్కూల్ విద్యార్థులు అధికా రులు, కాలనీవాసులు, మహిళలు, చిన్నారులు, పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యేలు వెనకబడి పోయారు

స్వచ్ఛ అవార్డుల్లో గుంటూరు పేరు లేకపోవడంపై సీఎం ఆగహనం

నెహ్రూనగర్ (గుంటూరు వెస్ట్): స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో రాష్ట్రంలో గుంటూరు నగరానికి అవార్డు రాకపోవడంతో తీవ్ర వెనకబా టుకు గురైనట్లు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశే ఖర్, స్థానిక ఎమ్మెల్యేలు వెనకబడిపోయారని సీం నారా చంద్రబాబునాయుడు ఆగహనం వ్యక్తం చేశారు. అధికారులు ఆళింది స్థాయిలో పని చేయడం లేదని ఆనంతృప్తి వ్యక్తం చేశారు. శని వారం గుడివాడలో జరిగిన స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వర్చువల్‌గా ఈ-ఆ టోలను ప్రారంభించారు. ఈ క్రమంలో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛాంధ్ర పురస్కారాల ప్రదానంలో భాగంగా సీఎం చంద్రబాబు గుంటూరు నగరంపై కీలక వ్యాఖ్యలు చేశారు. జవీవల జరిగిన ఆవార్డుల ప్రక టనలో గుంటూరు పేరు ఎక్కడా వినిపించకపోవ డంపై ఆయన తీవ్రంగా స్పందించారు. కేంద్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యేలు, వెనకబడిపోయారని, జకనైనా వారు వేగం పెంచి ముందుకు వెళ్లాలని సృష్టం చేశారు. ఒక పక్క సీఎం చంద్రబాబు గుం టూరు పారిశుద్ధ్యంపై చురకలు అంటిస్తుంటే మరో పక్క కేంద్ర మంత్రి పెమ్మసాని నవ్వుతూ సమా ధానం చెప్పడంపై ఒకింత విమర్శలకు తావిచి నట్లయింది. నగరాభివృద్ధిపై ప్రజల్లో వైతన్యం తేవ ల్సిన అవసరం ఉందన్న సీఎం.. 'ఐ లవ్ గుం టూరు' అనే బోర్డులు ఏర్పాటు చేసి, ఇవ్వటి నుంచి క్షేత్రస్థాయిలో పర్యవక్షణ ప్రారంభించాలన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా. లక్ష్మీపురం బ్రాంచి

BANK OF BARODA — Bharat Karo Vijaya

రోడ్ నెం.5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్డు, గుంటూరు-522007. ఫోన్: 0863-2272003, Email: LAKSHM@bankofbaroda.bank.in

స్థిరాస్తుల ఇక్రయం కొరకు అమ్మకం నోటీసు అనుబంధం-IV-ఎ (రూల్ 8(6) & 9(1) చూడవలెను)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 యొక్క అనుబంధిని నిబంధనల మరియు

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లోని రూల్ 8 (6) & 9 (1) నిబంధనలతో చదవబడిన స్థిరాస్తి తమ్మక కొరకు ఈ-వేలం విక్రయ ప్రకటన.

ఇందమమాలుమూగా సొంధాకు ప్రూపాదానికి మరియు ప్రత్యక్షంగా బ్యాంక్‌కు (లు) తనఖాగా/ద్వారా బ్యాంక్‌కు (లు) తక్కువ ప్రూపాదానికి మరియు ఈ దిగువ పేర్కొనబడిన స్థిరాస్తి తమ్మకం కొరకు ఈ-వేలం విక్రయ ప్రకటన. ఈ స్థిరాస్తులు ఇక్కడ వివరించిన విధంగా ఆయా ఖాతాదారు(లు) మరియు హామీదారు(లు) మరియు తనఖాదారు(లు) మరియు గ్యారంటార్(లు) వద్ద ఉన్నట్లు తెలుపబడినది. ఈ స్థిరాస్తులు "యథా ఉన్నది ఉన్నట్లు", "యథాలుకం మరియు ఏ రిసోర్టు లేకుండా" ప్రాతిపదికన అమ్మకం చేయబడును. బ్యాంక్‌కు (లు) తనఖాదారు(లు) / సహ-రుణగ్రహీత(లు) / గ్యారెంటార్ అసోసియేట్(లు) / బాగాలు/ ఎస్టేట్ ధర ఇంకను దీని కమిషను, ఎటాక్ మరియు దీనికి సంబంధించిన మొత్తం మరియు ఈ రిసర్వ్ ధర నిర్ణయించబడినది.

బ్యాంక్‌కు (లు) / తనఖాదారు (లు) / తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	ఖాతాల మొత్తము
M/s.మీనాక్షి ఎక్స్‌ట్రాక్ట్స్, తనఖా ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొపైటర్: శ్రీ పలవాయి హరిక్రష్ణ, రిజిస్ట్రర్ ఆఫీస్ & నివాస చిరునామా: దోర్ నం: 5-76-4-ఎ/1, మురళీ అంజనేయ 42 బస్టీ, బందరురోడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.	గుంటూరు జిల్లా, గుంటూరు మండలంలోని, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుంటూరు నిజీ, బందరురోడు, 42 టస్ట్ పిరియా, మున్సిపల్ పాత నాన్ను 30.2, కొత్త నాన్ను 30.3, ప్లాట్ నెం.1, టీయస్.నెం.22/3, మున్సిపల్ దోర్ నెం.5-76-4/1, ప్రస్తుత దోర్ నెం.28-7-220, పాత ఇనమెంబర్ నెం.4414/15, కొత్త ఇనమెంబర్ నెం.1021015930 మద్ద తను భూమి మరియు భవనం, అనగా 500 చ. గజాలు లేదా 418.06 చ. మీటర్ల నిర్మాణంలో గౌండ్, మొదటి, రెండవ, మూడవ అంతస్తులతో కూడిన భవనం యొక్క ఇక్రీయింపబడని వాటా కొలుబు మరియు సమస్త హక్కులు.	రి.11-10-2025 వేదింపుకి రూ. 4,92,59,070.89 (ఇప్పటిరాల నాలుగు కోట్ల తొంభై రెండు లక్ష్ల యాభై రెండువేల వేయి రూపాయలు మరియు ఎనభై పైసలు మాత్రమే) + 12-10-2025 నుండి ఇకపకారం వడ్డీ మరియు మెళ్ళ బ్యాంకు వసూలు చేయుటకు అయ్యే ఖర్చులు మరియు ఇతరములు.
M/s.మీనాక్షి ఎక్స్‌ట్రాక్ట్స్, తనఖా ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొపైటర్: శ్రీ పలవాయి హరిక్రష్ణ, C/o.దోర్ నం.5-121, నడిపేరు (గ్రామం, దాపిది) సంతరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522414, మరియు శుభద్ర కొందా: M/s.మీనాక్షి ఎక్స్‌ట్రాక్ట్స్, తనఖా ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొపైటర్: శ్రీ పలవాయి హరిక్రష్ణ, C/o.దోర్ నం. 1-843, అచ్చంపేట, నకురికల్ గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522409. 2. హామీదారు: శ్రీమతి పలవాయి సృనవ్వ లక్ష్మి, W/O.శ్రీ శ్రీనివాసరావు, R/o: దోర్ నెం. 5-76-4-ఎ/1, 42 బస్టీ, బందరురోడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.		

రిజర్వుధర: రూ.4,70,18,000/- ధరావతు: రూ.47,01,800/- బిడ్ పెంపుధర: రూ.2,00,000/-

ప్రాపర్టిల పర్యవేక్షణ వేళలు: ఆక్షన్ జరుగు తేదీ వరకు ఉ॥ 10.00 గం॥ నుండి మ॥ 05.00 గం॥ వరకు (మంచర్యు ఆనుమతితో మాత్రమే)

ఇ-వేలం తేదీ మరియు సమయం: 06.08.2026, ము॥ 2.00 గం॥ల నుండి సా॥ 6.00 గం॥ల వరకు

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి ఎల్‌సిబిలో https://www.bankofbaroda.in/e-auction మరియు ఆర్‌టిఏ పోర్టల్ https://www.bankofbaroda.in/e-auction లేదా సంప్రదించండి. అలాగే, ఆక్షన్ సేల్ నోటీస్ అథీకృత అధికారి టెలిఫోన్ నం: 0863-2272003 & మొబైల్ నం: 8977513912 పై సంప్రదించవచ్చు.

తేదీ: 18-07-2026, ప్రదేశము: గుంటూరు

సం/- డిప్టీ మేనేజర్ & అథీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా